



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక






సంపుటి: 01 సంచిక : 243. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ సోమవారం.16.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# మీ 'స్కిల్'కు సహకరిస్తాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఏర్పాటుచేసిన స్కిల్ యూనివర్సిటీకి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని కేంద్ర పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. ఆదివారంనాడాయన జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని కేంద్రమంత్రికి వివరించారు. నిరుద్యోగులకు ప్రయివేటురంగంలో ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ దోహదపడుతుందని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా వివిధ ప్రయివేటు సంస్థలు ప్రమోట్ చేస్తున్న శిక్షణా తరగతులు, కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఇది ఉపయోగంగా ఉంటుందనీ, ఐటీఐలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి, దాన్ని ఐటీఐలకు అనుసంధానిస్తామని చెప్పారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్టు ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్



చేయాలనీ, దీనికోసం ప్రత్యేక కమిటీ నియమించాలని చెప్పారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్‌రంజన్, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. సోమవారం జరగ నున్న కౌశల్‌మందన్ కార్యక్రమంలో హాజరయ్యేందుకు కేంద్రమంత్రి జయంత్ చౌదరి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీఎంను కలిశారు.

# పచ్చని పల్లెల్లో 'ఇథనాల్' మంటలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును స్థానికులు అడ్డుకున్నారు. నాలుగు నెలల పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేశారు. ఏకంగా ఆర్డీవోను కారులోనే 8 గంటల పాటు నిర్బంధించారు. పోలీసులపై ప్రజలు తిరగబడి దాడులు చేశారు. దీంతో వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇచ్చిన నిర్మాణ అనుమతులను రద్దు చేసింది. చిత్తనూర్‌లో తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఎకలాస్‌పూర్, చిత్తనూర్, మక్తల్‌తో పాటు చుట్టు పక్క గ్రామాల ప్రజల ఆందోళనలను పోలీసులు అణిచి వేశారు. దాదాపు 100 మందికి పైగా ప్రజలపై కేసులు నమోదు చేశారు. కొంత మందిపై రౌడీషీట్ సైతం తెరిచారు. పోలీసుల లాఠీచార్జిల్లో అనేక మంది గాయపడ్డారు. ఎకలాస్‌పూర్‌కు చెందిన కటిక కాశిం అనే వ్యక్తి పోలీసుల దెబ్బలకు కోలుకోలేక ఆస్పత్రిలో చికిత్స పొంది చివరికి చనిపోయాడు. అయినా ఫ్యాక్టరీ ఏర్పాటు ఆగలేదు. గతేడాది నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తిని ప్రారంభించింది. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడలోనూ పనులను చుట్టు పక్కల గ్రామాల ప్రజల నిరసనలతో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిచి పోయాయి. అయినా ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని జనం ఆందోళన కొనసాగిస్తున్నారు. ఆందోళనకారులు పరిశ్రమ ఏర్పాటుచేస్తున్న గాయత్రి కంపెనీకి చెందిన సామగ్రి, కార్లు ధ్వంసం చేయడంతోపాటు కూలీలను తరిమేశారంటూ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలి ఠాణాలో కేసు నమోదైంది. వెయ్యి మందికిపైగా ఆందోళనలో పాల్గొనగా, 45 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. కేసులకు వెరవకుండా ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తూనే ఉన్నారు. తాజాగా భూ భారతి రెవెన్యూ సదస్సును సైతం గ్రామ రైతులు బహిష్కరించారు. ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలంటూ శాంతియుత పోరాటం చేస్తున్నవారిని కంపెనీ యాజమాన్యం, బౌన్సర్లు, పోలీసులతో కలిసి భయభ్రాంతులకు గురిచేస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇథనాల్ కంపెనీల ఏర్పాటును ప్రజలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. ఈ పోరాటంలో సామానుయులు మినహా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు పాల్గొనడం లేదు. కాంగ్రెస్ వీటి ఏర్పాటుపై మౌనం వహిస్తుండగా, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన స్థానిక నేతలు అక్కడక్కడా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారే తప్ప వాటిని అడ్డుకునేందుకు ప్రజలతో కలిసి రావడం లేదు.

పోలీసుల తీరు

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలంటూ స్థానిక ప్రజలు చేస్తున్న ఆందోళనలు అక్కడక్కడా హింసాత్మకంగా మారుతున్నాయి. ప్రజలు మూకుమ్మడిగా రోడ్డెక్కి నిరసన చేపట్టిన సందర్భాల్లో పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తు న్నారనే ఆరోపణలున్నాయి. దిలావర్‌పూర్, చిత్తనూర్, దన్వాడ తదితర ప్రాంతాల్లో పోలీసులు ఏక పక్షంగా నిరసన కారులపైనే కేసులు పెట్టడం జరిగిందనే విమర్శలున్నాయి. శాంతియుత పోరాటం చేస్తున్నవారిపై కంపెనీ యాజమాన్యం, బౌన్సర్లు కలిసి దాడులకు పాల్పడుతున్నా వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదని ప్రజలు




ఆరోపిస్తున్నారు. దాడుల్లో గాయపడ్డ వారి నుంచి కనీసం ఫిర్యాదు కూడా స్వీకరించడం లేదని తెలుస్తోంది.

దాడుల చేయడం మాకు తెలియదు

"పెద్దదాన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో నా కుమారుడిని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు కొట్టుకుంటూ లాక్కెళ్లారు. నా కొడుకును రక్షించండంటూ కాళ్లా వేళ్లా పడ్డా కనికరించలేదు. అయ్యా మాకు పంటలు పండించడమే తప్ప దాడులు చేయడం తెలియదు"

బజారమ్మ. పెద్ద దన్వాడ

ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దు. ఈ కంపెనీ ఏర్పాటైతే దన్వాడ గ్రామం వల్లకాడవుతది. నీరు పాడై మనుషులతో పాటు మూగ జీవాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. పచ్చని పంట పొలాలు, ప్రజల మధ్యన కాకుండా ఏ అటవీ ప్రాంతాల్లోనో కంపెనీని ఏర్పాటు చేసుకోండి. దయ చేసి మా గ్రామాన్ని వదిలి పెట్టండి.

నారాయణ, మాజీ సర్పంచ్ చిన్నదన్వాడ

కేసులను ఎత్తివేయండి

చిత్తనూర్ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రెండేండ్ల క్రితం పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. చిత్తనూర్, ఎకలాస్‌పూర్, జిన్నారంతో పాటు చుట్టు పది గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు. మూడు గ్రామాలకు చెందిన 98 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎనిమిది మందిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. నా భర్త రాంచంద్రయ్యను రాత్రి పూట ఇంటినుంచి కొట్టుకుంటూ తీసుకెళ్లి రిమాండ్‌కు తరలించారు. నెల రోజుల పాటు జైల్లోనే ఉన్నారు. ప్రజల ఆందోళనలు పట్టించుకోకుండా ఫ్యాక్టరీని నిర్మించి, ఇథనాల్ తయారు చేస్తున్నారు. కాని మేం మాత్రం రెండేండ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఎవరి కోసం? మాపై పెట్టిన కేసులను ఎత్తేయాలి. –హన్మమ్మ, ఎకలాస్‌పూర్, మరికల్

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆధునిక విద్యాబోధన

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతో కూడిన ఆధునిక విద్యాబోధనను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దానిలో భాగంగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యారంగంలో స్వచ్ఛందంగా విశేష సేవలు అందిస్తున్న సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థలతో విద్యాశాఖ ఈ ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్‌పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలు ప్రభుత్వంతో ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తుంది.

నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. దశలవారీగా 33 జిల్లాల పరిధిలో 5 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరిస్తుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు, మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు విదార్థుల్ని సన్నద్ధుల్ని చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తారు.

ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో



వీడియో ఆధారిత స్టీమ్ ద్వారా శిక్షణ అందిస్తుంది.

డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 (ఇంటర్) వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.

పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది.

ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీ హరిత, ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణానికి టీఆర్ఎల్‌డీ కృషి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ (టీఆర్ఎల్‌డీ) కృషి చేస్తుందని కేంద్ర మంత్రి జయంతి చౌదరి అన్నారు. ఆదివారం కవాడిగూడలో టీఆర్ఎల్‌డీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ ఏర్పాటు చేసిన పార్టీ రాష్ట్ర నూతన కార్యాలయాన్ని జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జయంతి చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2012 – 2014 మధ్య కాలంలో తెలంగాణ ఉద్యమంలో పార్టీ కీలకపాత్రతో పాటు, తాను కూడా నేరుగా పాల్గొన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో పార్టీని మళ్లీ బలో పేతం చేయాల్సిన ఆవశ్యకతను కార్యకర్తలకు వివరించారు. రైతులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరి



ంచడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు విఫలమ య్యాయని విమ ర్శించారు. సామాజిక న్యాయం కోసం పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళాధ్యక్షురాలు కె.ఇందిరా, వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర సిద్ధార్థ్, గిరి కుండే, విశాల్ వంజారి, మల్లేశ్ గౌడ్, ఋషట్ జైన్, ఓంకార్ గౌడ్, మడకం ప్రసాద్, నునే భాస్కర్‌రావు, నరసింహారావు, కోరె సాయిరామ్, ప్రధాన కార్యదర్శులు, హైదరాబాద్ అధ్యక్షులు టైగ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బీరప్ప, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టాన్ని కాపాడుకోవాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సమాజానికి పనికొచ్చే ప్రశ్నలడగడం ద్వారా ఆర్టీఐ చట్టాన్ని కాపాడుకోవాలని కేంద్ర మాజీ సమాచార కమిషనర్ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు అన్నారు. సిటిజన్స్ ఫోరం (హెచ్‌సీఎఫ్), పీపుల్స్ ఫ్రంట్ ఫర్ రైట్ టూ ఇన్ఫర్మేషన్ (పీఎఫ్ఆర్ఐ) సంయుక్తంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "ఆర్టీఐ చట్టం అమలు తీరు.. పొంచి ఉన్న ప్రమాదాలు" అనే అంశంపై ఆదివారం చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది అధికారులు ప్రశ్న రూపంలో అడిగితే సమాచారం ఇవ్వడం లేదనీ, సమాచారం రాబట్టడం ప్రధానం తప్ప ఏ రూపంలో అడిగారు అనేది ప్రధానం కాదని అన్నారు. అలాంటి వారికి ప్రశ్న రూపంలో కాకుండా కావలసిన సమాచారాన్ని రాబట్టే పద్ధతిలో అడిగి సమాచారాన్ని తీసుకోవాలని




సూచించారు. ప్రపంచంలోనే అతి గొప్ప సమాచార హక్కు చట్టం మనదేశంలో ఉన్నదనీ, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని గుర్తు చేశారు. ఆర్టీఐ నిపుణులు శ్రీనివాస్ మాదవ్ మాట్లాడుతూ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023 (డీపీడీపీ) పేరిట కేంద్రం తీసుకొచ్చిన చట్టం వల్ల ఆర్టీఐ చట్టం లక్ష్యం దెబ్బతినే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తుల గోప్యత పేరిట సామాజిక సమాచారాన్ని కూడా అధికారులు దాటవేసే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం బతుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. దురదృష్ట వశాత్తు నేటి యువతలో అది సన్నగిల్లిందని అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. పార్థసారథి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రమాదంలో ఉన్నదనీ, దాన్ని కాపాడుకోవటం కోసం ప్రజా సంఘాలు, సంస్థలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, పీఎఫ్ఆర్ఐ అధ్యక్షులు యాదయ్య అధ్యక్షత వహించారు.

# విమాన ప్రమాద మృతులకు నైటా సంతాపం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అహ్మదాబాద్ దుర్ఘటనలో చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) తీవ్ర సంతాపం తెలిపింది. ఆదివారం న్యూయార్క్‌లో నైటా అధ్యక్షురాలు వాణి అనుగు ఆధ్వర్యంలో కార్యవర్గం, సభ్యులు మృతులకు నివాళులు అర్పించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఎన్ఆర్ఐలను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. విదేశాల్లో ఉంటున్న భారతీయుల సంఖ్య భారీగా పెరిగిందనీ, వారంతా భారతదేశం రాకపోకలకు తరచుగా ఎయిర్ ఇండియా విమానాల్లో



ప్రయాణించేందుకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఎన్ఆర్ఐల్లో ఆత్మవిశ్వాసం నింపాలంటే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలను పునారావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# బస్సు డ్రైవర్ సరితకు రవాణామంత్రి శుభాకాంక్షలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్ సరితకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఆర్టీసీ మహిళా సాధికారత దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆర్టీసీ జేబీఎమ్ సంస్థకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్‌గా సరితకు ఉద్యోగం ఇప్పించారని తెలిపారు. మహిళా డ్రైవర్ సరిత కూడా రవాణాశాఖ మంత్రికి ధన్యవాదాలు చెప్పారని వివరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవింగ్ విభాగంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండాకు చెందిన వీ సరిత మిర్యాలగూడ డిపోలో జేబీఎమ్ సంస్థ నుంచి ఆర్టీసీ




ఎలక్ట్రిక్ బస్సు మహిళా డ్రైవర్‌గా విధుల్లో చేరారనీ, ఆమె హైదరాబాద్ టూ మిర్యాలగూడ బస్సును నడుపుతున్నారని వివరించారు. ఆమె గతంలో ఢిల్లీలో రవాణా సంస్థలో పదేండ్లు డ్రైవర్‌గా విధులు నిర్వహించారనీ, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తనకు స్వస్థలంలో డ్రైవర్‌గా అవకాశం ఇవ్వాలని ఇటీవల రవాణా శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి జేబీఎమ్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి, తెలంగాణ ఆర్టీసీ మిర్యాలగూడ డిపోలో నియమించారని చెప్పుకొచ్చారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

# డాక్టర్ సురేష్ అల్లాడికి సుమన్ టీవీ అవార్డు

## మానసిక వైద్యులుగా ఆయన నిర్మల్ జిల్లా ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘం....

## ఆయనను అభినందిస్తున్న డాక్టర్లు ప్రజాప్రతినిధులు శ్రేయోభిలాషులు.....





హైదరాబాదులో సుమన్ టీవీ అవార్డుతో డాక్టర్ సురేష్ అల్లాడి.

నిర్మల్ జిల్లా జూన్ 15 అమృత్ తెలంగాణ నిర్మల్, భైంసా , ఖానాపూర్ ప్రాంతాల్లో అత్యుత్తమ మానసిక వైద్య సేవలు అందిస్తూ నిరంతరం మానసిక రోగులకు అందుబాటులో ఉంటూ ఎంతో మందిని ఆత్మహత్య ల నుండి కాపాడి, జిల్లాలో వివిధ పాఠశాలల్లో, కాలేజీలల్లో విద్యార్థులకు మానసిక ధైర్యం అందిస్తున్నందుకు గాను సైకియాట్రీ విభాగంలో ఉత్తమ వైద్యునిగా డాక్టర్ సురేష్ అల్లాడి, కి సుమన్ టీవీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో సుమన్ టీవీ అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ టాపర్ వచ్చినప్పటి, మెట్రో సిటీ లాంటి ప్రాంతాల్లో పనిచేసిన తృప్తి కంటే నిర్మల్ ప్రాంతంలో అనేక పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించి, కౌన్సెలింగ్ ఇచ్చి మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సుమన్ టీవీ బెస్ట్ డాక్టర్ అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడి లక్ష్మీనారాయణ, మధు యాష్కీ, సిపిఐ నారాయణ, డాక్టర్లు ప్రముఖులు నేను గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న మానసిక సేవలకు వారు ప్రత్యేకంగా నన్ను అభినందించారు.


డాక్టర్ సురేష్ అల్లాడిని అభినందిస్తున్న సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు మధు యస్కి

# డాక్టర్ చంద్రిక, కాసావార్ కు సుమన్ టీవీ అవార్డ్,...

## చేసిన సేవలను గుర్తించి సుమన్ టీవీ వారు అవార్డు ఇవ్వడం చాలా సంతోషం... అవార్డు రావడంతో ప్రముఖుల అభినందనలు..

నిర్మల్ జిల్లా జూన్15 అమృత్ తెలంగాణ నిర్మల్ కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక కాసావార్, కు ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సుమన్ టీవీ యాజమాన్యం ఆమెకు రాష్ట్ర స్థాయి అవార్డు ద్వారా ఘనంగా సన్మానించారు హైదరాబాద్ హెచ్ఐసీసీ సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్లకు సుమన్ టీవీ యాజమాన్యం అవార్డులతో సన్మానం చేయడం జరిగింది దేవిభాయి హాస్పిటల్ డాక్టర్ చంద్రిక కాసావార్, సంతాన సాఫల్య నిపుణురాలిగా ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు తన ట్రీట్మెంట్ ద్వారా సంతానం కలిగే విధంగా చేస్తున్నారు అదేవిధంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ ద్వారా ఎంతో మంది దూర ప్రాంతాల వారికి సలహాలు సూచనలు మరియు పిల్లలు లేని వారికి ఆన్లైన్ ద్వారా కన్సల్టెన్సీ చేస్తున్నారు ఆమె చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడంతో పలువురు నిర్మల్కు చెందిన డాక్టర్లు వారి శ్రేయోభిలాషులు అభినందనలు తెలుపుతున్నారు


హైదరాబాదులో సుమన్ టీవీ వారు అందించిన అవార్డుతో డాక్టర్ చంద్రిక కాసావార్,

# డాక్టర్ అనిల్ జాదవ్ కు సుమన్ టీవీ అవార్డ్,.

## చేసిన సేవలను గుర్తించి సుమన్ టీవీ వారు అవార్డు ఇవ్వడం చాలా సంతోషం...

## అవార్డు రావడంతో డాక్టర్లు ప్రజా ప్రతినిధులు శ్రేయోభిలాషులు ప్రజల అభినందనలు..

నిర్మల్ జిల్లా జూన్15 అమృత్ తెలంగాణ భైంసా కు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ జాదవ్, అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సుమన్ టీవీ యాజమాన్యం రాష్ట్ర స్థాయి అవార్డు ద్వారా ఘనంగా సన్మానించారు హైదరాబాద్ హెచ్ఐసీసీ సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్లకు సుమన్ టీవీ యాజమాన్యం అవార్డులతో సన్మానం చేయడం జరిగింది (JDR)మెమోరియల్ ఆధ్వర్యంలో కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి చిన్న పిల్లల వైద్య నిపుణులు గా ఎంతోమంది పేద మధ్యతరగతి పిల్లలకు తన ట్రీట్మెంట్ ద్వారా వారి జీవితాలను మెరుగుపరుస్తూ ఆయన చేస్తున్న సేవలను గుర్తించి సుమన్ టీవీ వారు అవార్డు ఇవ్వడంతో డాక్టర్లు ప్రజా ప్రతినిధులు శ్రేయోభిలాషులు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు


హైదరాబాదులో సుమన్ టీవీ వారు అందించిన అవార్డుతో డాక్టర్ అనిల్ జాదవ్ ,

# రైతు నేస్తం యూనిట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవం చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి


నగేష్ రెడ్డి ఏవో అదిలాబాద్ గ్రామీణ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ గ్రామీణ న్యూస్ రైతు వేదిక లలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుపబడును. కావున దీనికి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన గలరని మనవి ఇట్టి కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవం జరుగును, రైతు సోదరులు కార్యక్రమం లో పాల్గొనగలరని మనవి. మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి తెలిపారు

# వికలాంగుడిపై దాడి.. రోడ్డుపై రాస్తారోకో

దండేపల్లి: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన భారతపు ప్రభాకర్ అనే దివ్యాంగునిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలని కోరుతూ కొండపూర్ గ్రామస్తులు పోలీస్ స్టేషన్ సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రాస్తారోకో చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. అదే గ్రామానికి చెందిన భారత సత్తవ్వ, కుమారస్వామి కుటుంబాలకు ఇంటి పక్కనే ఉన్న పెరడు విషయంలో గత కొద్ది కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కుమారస్వామితో పాటు లింగయ్య, అమృత, గంగ లక్ష్మిలు సత్తవ్వపై దాడికి పాల్పడ్డారు. దీంతో పక్కనే ఉన్న సత్తవ్వ మరిది అయిన ప్రభాకర్ గొడవ ఆపేందుకు వెళ్లగా అతనిపై కుమారస్వామి, లింగయ్య, అమృత, గంగలక్ష్మిలు మూకుమ్మడిగా దాడి చేశారు. దీంతో ప్రభాకర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోవడం లేదని, న్యాయం చేయాలంటూ ఆదివారం పోలీస్ స్టేషన్ సమీపంలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఎస్ఐ తహసీనుద్దిన్ ఎంత చెప్పినా వినకపోవడంతో లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి రంగ ప్రవేశం చేసి వారితో మాట్లాడారు. దాడి చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ విషయమై సిఐ రమణమూర్తిని వివరణ కోరగా ఫిర్యాదు స్వీకరించామని, పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే మెడికల్ రిపోర్ట్ రాకుండా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని, రిపోర్టు రాగానే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మాల సంఘం ఆధ్వర్యంలో ఎల్క రాజు జన్మదిన వేడుకలు


శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మాల సంక్షేమ సంక్షేమ బోథ్ మండల అధ్యక్షులు ఎల్క రాజు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొప్పుల రమేష్, కార్యదర్శి సూధాకర్, నాయకులు బేర దేవన్న, సూరం భగవాన్లు, సింగరి అశోక్, దాసరి బాబన్న, గడుగు నరేందర్ ,పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, మేదరి స్వామి, సురేందర్, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పచ్చిమట్ల సొంత డబ్బులతో సీసీ రోడ్డు నిర్మాణం..



భువనగిరి :అమృత్ తెలంగాణ: మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు. గత వారం రోజుల క్రితం గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆహ్వానం మేరకు గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో దైవ దర్శనం చేసుకుని తన సొంత డబ్బుతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు పనులను ఆయన పూర్తి చేశారు. అలాగే గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎక్కడా ఏమైనా ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవీరవెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారీ గారు, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ , బండసోమారం తాజా మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ , వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య, వీరవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరామర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి కాలనీకి చెందిన కస్తాల అరుణ్ ఇటీవల సర్జరీ అవగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో పరామర్శించడం జరిగింది. అనంతరం విద్య నగర్ మాజీ కౌన్సిలర్, బిసి సంఘం ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలపాలు కాగా పరామర్శించడం జరిగింది. అదే విధంగావార్డు నెంబర్ 3కి చెందినకాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ వదూద్ ఇటీవల మరణించగా కుటుంబసభ్యులను, బేలా మండల దహెగాం గ్రామంలో మాజీ జడ్పిటిసి రాందాస్ అత్తమ్మ

ఇటీవల మరణించగాకుటుంబ సభ్యులను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరామర్శించడం జరిగింది.శ్రీకాంత్ రెడ్డి వెంట సీనియర్ నాయకులూ నలిమెల నవీన్ రెడ్డి ,INTUC జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, మొయిన్, ఎండి అఫ్సర్,సమ్ము తదితరులు ఉన్నారు.

# ఎస్సైకి సన్మానం చేసిన గల్ఫ్ సంక్షేమ సమితి సభ్యులు..

జన్నారం :అమృత్ తెలంగాణ: తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి– ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన, ఎస్సై గొల్లపల్లి అనూష ని రాష్ట్ర, మండల నాయకులతో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా కల్లెడ భూమయ్య మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, సామాజిక న్యాయం పరిరక్షణకు



ఎస్సై మరిన్ని సేవలు అందించాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తూ, న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని, ఆ దిశగా ఎస్సై అనూష చక్కటి బాధ్యతతో ముందంజలో ఉన్నారని అన్నారు.

# సోషల్ మీడియాలో కత్తులతో పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్ - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

**నిందితుడు ధన్గట్ సుధీర్, అరెస్టు రిమాండ్.**
**ఇదివరకే ఇతని పై 9 కేసులు నమోదు**
**మావలలో పశువుల వాహనాన్ని బెదిరించిన కేసు అయినప్పటినుండి పరారీ.**
**ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహారాష్ట్ర గడ్చిరోలి నందు నిందితున్ని పట్టుకున్న జిల్లా పోలీసులు.**
**నిందితుడి వద్ద నుండి ఒక తల్వార్ స్వాధీనం.**
**ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా, పబ్లిక్ స్థలాలలో కత్తులతో, డాగర్లతో ప్రదర్శనలు చేసి సోషల్ మీడియాలో పోస్టులు.**
**నిందితుడి పై త్వరలో రౌడీ షీట్ ఓపెన్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :ఆదిలాబాద్ పట్టణం కొత్త కుమ్మరివాడకు చెందిన నిందితుడు ధన్గట్ సుధీర్ S/O శంకర్, మూడు నెలల క్రితం ఆదిలాబాద్ జిల్లాలోని మావల నందు పశువుల వాహనాన్ని ఆపి వాహన యజమానిని చంపుతానని బెదిరించి, డబ్బులు వసూలు చేసి దౌర్జన్యం చేసిన కేసులో పరారీలో ఉ ఒడడం జరిగింది. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో, డాగర్లతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా శాంతి భద్రత ల సమస్యలను తలెత్తెల ప్రయత్నించినందుకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు, పబ్లిక్ స్థలాలలో కత్తులతో ప్రదర్శనలు చేసి, పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకొని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉండే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితుడు గతంలో పశువుల వాహనం వద్ద డబ్బులు దౌర్జన్యం చేసిన కేసు, సోషల్ మీడియాలో కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా ఉన్న కేసు, స్థానిక ఎగ్జిబిషన్ యజమాని వద్ద డబ్బులను దౌర్జన్యంతో అడిగిన కేసు, పట్టణంలో మొత్తం తొమ్మిది కేసులలో నమోదు అయినదని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేసి తగు చర్యలు తీసుకోవడం పడుతుందని తెలిపారు. ఇతనిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఐరితాండకు సంబంధించిన ఆళ్లపల్లి అనే గ్రామంలో పట్టుకోవడం జరిగిందని అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పాత్రిక సమావేశంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, మావల సీఐ కె స్వామి పాల్గొన్నారు.

ఇతనిపై జిల్లాలో నమోదైన కేసుల వివరాలు

1. Cr. No. 40/2018 Adilabad I Town. U/Sec. 188, 290 IPC of PS
2. Cr. No. 149/2023 U/Sec. 506, 324 IPC of PS Adilabad I Town.
3. Cr. No. 303/2024 U/Sec. 191 (2). 121 (1), 132, 190, 126 (2), 191 (3) BNS of PS Adilabad I Town.
4. Cr. No. 198/2025 U/Sec. 308 (5) BNS of PS Adilabad | Town:
The accused was threatened the one person, who run the exhibition in diet ground. Adilabad and demanded money to him by showing knife in public place.
5. Cr. No. 372/2024 U/Sec. 296 (b), 326 (g). 326 (f) r/w 3 (5) BNS of PS Adilabad II Town. In this case the accused set fire the auto.
6. Cr. No. 204/2024 U/Sec. 126 (2), 351 (3) BNS of PS Adilabad-Rural.
7. Cr. No. 42/2020 U/Sec. 324 r/w 34 IPC of PS Mavala.
8. Cr. No. 156/2025 U/Sec. 126 (2), 285, 351 (3) r/w 3 (5) BNS of PS Mavala.
9. Cr. No. 168/2025 U/Sec. 308 (5), 126 (2) r/w 3 (5) BNS of PS Mavala.


# 24 గంటల్లో దోపిడి కేసును ఛేదించి, ముఠా ముఖ్య సభ్యుని అరెస్టు - ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు

- 24 గంటల్లో రెండు దొంగతనాలు చేసిన నిందితుడు అరెస్ట్.
- శనివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో చౌడేశ్వరి మాత ఆలయంలో ముఠాతో దోపిడి, ఈరోజు రాత్రి వడ్డెర కాలనీలో ఒంటరిగా దొంగతనం యత్నం.
- ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు.
- గంజాయి మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్న వ్యక్తి.
- దోపిడి కి పాల్పడిన ఒక కత్తి, ఒక సెల్ ఫోన్, గంజాయి పరికరం, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం
- జైలు శిక్ష నుండి విడుదలైన నాలుగు రోజుల వ్యవధిలోనే మళ్లీ నేరాలకు పాల్పడిన నిందితుడు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ పట్టణంలోని చిలుకూరి లక్ష్మీ నగర్ కు చెందిన నిందితుడు షేక్ సమీర్ %ం/శీ% షేక్ హసన్ ఈ వారమే ఒక సంవత్సరం జైలు శిక్ష తర్వాత నిజామాబాద్ జైలు నుండి విడుదలై, గంజాయి కి బానిసై శనివారం ఉదయం రెండు గంటల సమయంలో స్థానిక చౌడేశ్వరి మాత ఆలయంలో ముఠా సభ్యులైన క్రాంతి నగర్ కు చెందిన షేక్ అయాన్ మరియు మహారాష్ట్ర కు చెందిన రాహుల్ అనే ముగ్గురు కలిసి ఆలయంలో వాచ్మెన్ వద్ద కత్తి చూపించి అతని వద్ద ?3,000 నగదు మరియు చౌడేశ్వరి ఆలయం లోపల బీరువాలో గల మూడు గ్రాముల ముక్కుపుడకను దొంగలించుకుని పోయాడని ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలియజేశారు. ఈ ముఠా సభ్యులలో కీలకంగా వ్యవహరిస్తున్న షేక్ సమీర్ చౌడేశ్వరి మాత ఆలయంలో దొంగతనం దోపిడీకి పాల్పడిన తర్వాత ఈరోజు ఒంటరిగా వడ్డెర కాలనీలో దొంగతనానికి ప్రయత్నించాడు, యజమానులు చప్పుడు కావడంతో ఇంటి లోపలి లైట్లు వేయగా వారిని నెట్టివేసి పారిపోయినాడు అని తెలిపారు. ఇతను గంజాయి సేవిస్తూ దోపిడీలకు దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇతనిపై గంజాయి టెస్ట్ నిర్వహించగా, గంజాయి తాగినట్టు ధ్రువీకరణ కావడంతో అతనిపై గంజాయి కేసు కూడా నమోదు చేసినట్టు తెలిపారు. ముఠా సభ్యులలో మిగిలిన ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుడు హైామయ ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ఈరోజు ఉదయం రైల్వే స్టేషన్ నందు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను షేక్ సమీర్ గా తేలడంతో, అతను అన్ని నేరాలు చేసినట్టు ఒప్పుకున్నారు అని తెలిపారు. ఇతని వద్దనుండి ఒక చిన్న కత్తి, గంజాయి తాగే



పరికరం, వెయ్యి రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జైలను శిక్ష అనుభవించి విడుదలైన మూడు రోజుల వివదిలోని తిరిగి నేరాలకు పాల్పడుతూ ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా ముఖ్యంగా ఆలయాలలో దొంగతనాలను నిర్వహిస్తూ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు అని తెలిపారు. మిగిలిన ముఠా సభ్యులను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను రెన్యువల్ చేయాలి..



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలు అమూల్యమైనవి, విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంలో అరకొర జీతాలతో సంవత్సరంలో 7 నెలలే అంతే అవకాశం ఉన్న అంకితభావంతో అహర్నిశలు శ్రమిస్తు విద్యా బోధననే వృత్తిగా స్వీకరించి బోధిస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను కొనసాగించాలని డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర ఈశ్వర్ లాల్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం అకాడమిక్ క్యాలెండర్ లో భాగంగా నెల 4వ తేదీ నుంచి రాష్ట్రంలోని 10 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న 149 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ద్వితీయ, తృతీయ సంవత్సర తరగతులు ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతాయి.

పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలు జూన్ 8 నుండి పాఠాలను ప్రారంభించాయి. అయితే, ఈ డిగ్రీ కళాశాలల్లో 30 శాతం నుండి 90 శాతం వరకు బోధన అతిథి అధ్యాపకులపై ఆధారపడుతోంది. ఉదాహరణకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 309 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో సుమారు 42 మంది గెస్ట్ లెక్చరర్లు బోధనలో నిమగ్నమయ్యారు. నాగర్కర్నూల్ జిల్లాలోని 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ 68 మంది పనిచేస్తున్నారు, ముఖ్యంగా జిల్లాకేంద్రంలో ఉన్న రెండు కళాశాలల్లో 50 శాతం వరకు బోధన అతిథి అధ్యాపకుల ద్వారానే కొనసాగుతోంది. అలాగే కొండనాగుల, అమ్రాబాద్ డిగ్రీ కళాశాలలో సగానికి పైగా క్లాసులు గెస్ట్ లెక్చరర్ల ద్వారానే నడుస్తున్నాయని గుర్తు చేశారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటి వరకు ఫైనాన్స్ అప్రూవల్, గెస్ట్ లెక్చరర్ల నియామక నోటిఫికేషన్ ఇవ్వకపోవడం వల్ల ఆలస్యం కావడం తో వచ్చే నెలలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశానుసారం పేపర్లలో కళాశాలల వారిగా నోటిఫికేషన్ ఇచ్చి అప్లై చేసుకోవడానికి కొంత సమయం తీసుకుని, ఆ తర్వాత ఇంటర్వ్యూ తేదీలను ఖరారు చేసుకుని త్రీ మెన్ కమిటీతో డెమోల పేరా మరో నెల రోజుల కాలయాపన ద్వారా విద్యార్థులు చాలా సబ్జెక్ట్ ల లకు అధ్యాపకులు లేక పాఠాలు అర్థం కాక చదువుకోడానికి ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదారు సంవత్సరాల నుండి, గడచిన విద్య సంవత్సరంలో బోధన చేసిన గెస్ట్ లెక్చరర్ల సేవలను వెంటనే రేన్యువల్ చేయాలని తద్వారా విద్యార్థులకు సమయానుకూలంగా సిలబస్ పూర్తి చేసే అవకాశం, వారి సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు ధైర్యంగా సన్నద్ధమయ్యే విధంగా ,నాణ్యమైన ఉన్నత విద్య అందేలా చూడాలని ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి ఉన్నత విద్యా కమిషనర్ విద్యాశాఖ కార్యదర్శిని కోరారు.

# గ్రామపంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తం




అచ్చంపేట : అమృత్ తెలంగాణ: గత 16 నెలలుగా గ్రామ పంచాయతీల సర్పంచ్ ల పదవీకాలం ముగిసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు నిలపదలా చేసింది. పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నిధులు నిలుపుదల కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామ పంచయతీలలో పన్నుల రూపంలో వసులైన నిధులను వాడుకోవడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉ ఒటుంది. ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి నిర్వహణ చేస్తున్నట్లు కొందరు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని అవస్థలు పడుతూ పంచాయతీలలో నిర్వహిస్తుంటే మళ్ళీ ప్రభుత్వం డిఎస్ఆర్ (డైలీ శానిటేషన్ రిపోర్ట్ ) యాప్ తలనొప్పిగా మారిందని కార్యదర్శులు మండిపడుతున్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల లోపు ఫేస్ (ముఖం) గుర్తింపుతో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. రోజువారిగా ఇతర వివరాలతో పాటు పనుల వివరాల ఫోటోలను యాప్ లో నమోదు చేయవలసి ఉంటుంది. ప్రతిరోజు ఎన్ని నివాస గృహాల నుంచి చెత్త సేకరిస్తున్నారు. నమోదు చేయవలసి ఉంటుంది. తడి పొడి చెత్త వివరాలను ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా యాప్లో నమోదు చేయవలసి ఉంటుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిఎస్ఆర్ యాప్ లో డైలీ శానిటేషన్ రిపోర్టు పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయడం లేదు.

గ్రామపంచాయతీ నిర్వహణ, పారిశుద్ధ్య( డ్రైనేజీ) నిర్వహణ, స్మశాన వాటిక, గ్రామస్తులకు ట్రేడ్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, ఇతర పలు రకాల పనులను ఆన్లైన్ ద్వారా నిర్వహించాలంటే గ్రామపంచాయతీలలో కంప్యూటర్ సౌకర్యం లేదు. ప్రతి విషయానికి మండల పరిషత్ లో కంప్యూటర్ ఆపరేటర్ పై ఆధారపడి ఉంటున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వివిధ శాఖలకు చెందిన అధికారులను స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. వీరు పేరుకే పరిమితమయ్యారు. మా శాఖ పనులే మాకు చాలా ఉన్నాయి. మీరు గ్రామపంచాయతీ కార్యదర్శులు కదా%ౌ% మీరే మీ పనులు చేసుకోండి అని చెబుతున్నట్లు కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు చెప్తున్నారు. ఇప్పటికే 30కి పైగా పనుల భారంతో అవస్థలు పడుతున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం మళ్లీ డైలీ శానిటేషన్ రిపోర్ట్ యాప్ తీసుకురావడం సరైనది కాదని కార్యదర్శులు మండిపడుతున్నారు. కొత్త యాప్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం ప్రభుత్వం మినహాయించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు.

# నిర్మల్ జిల్లా బాసరలో విషాదం

**పుణ్య క్షేత్రంలో స్నానానికి వెళ్ళి ఐదుగురు మృత్యువాత**
**అనుమతి ఉన్న స్నాన ఘాట్ లో మాత్రమే భక్తులు స్నానం ఆచరించాలి**
**జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల ఐపిఎస్**



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాలోని బాసర పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లి నది స్నానం ఆచరించడానికి వెళ్ళి ఐదుగురు యువకులు నది లో మునిగి మరణించడం జరిగింది. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు, మిగతా ఇద్దరు వీరి సమీప బంధువులు ఉండటం వల్ల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది హైదరాబాద్ చింతల్ మరియు దిల్సుక్ నగర్ కి చెందిన 18 మంది బాసర పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లారు అందులో భాగంగా నది స్నానం ఆచరించడానికి బోట్ లో నది మధ్యలో గల దీవి లాంటి ప్రాంతానికి వెళ్ళి అక్కడ దిగి స్నానం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కాలు జారి అక్కడున్న లోతులోకి మునిగి మరణించడం జరిగింది. మృతులు రాకేశ్ (20), మధన్ (18), భరత్(16), వినోద్ (19) మరియు హ్రితిక్ (22). ముఖ్యంగా భక్తులు అనుమతి ఉన్న స్నాన ఘాట్ లల్లో మాత్రమే స్నానం చేయాలి అంతే తప్ప నది లో ఎక్కడ పడితే అక్కడ స్నానాలు చేయకూడదు.కావున భక్తులందరూ జరుగుతున్న ప్రమాదాల్ని దృష్టి లో ఉ ంచుకొని జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. బాసర నది ప్రమాదం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపిఎస్ దీనిపై సమీక్షించారు, ఏఎస్పీ అవినాష్ కుమార్, సిఐ మల్లేష్ (ముధోల్), ఎస్సై శ్రీనివాసులతో కలిపి ఈ కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నదిలో అనుమతి ఉన్న స్నాన ఘాట్ లో మాత్రమే భక్తులు స్నానాలు చేసే లాగా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని ప్రదేశాల్లో మరియు ప్రమాదకరం గా ఉన్న ప్రదేశాల్లో భక్తులు స్నానానికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశించారు.

# బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం..



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: నల్లమల్ల ప్రాంతం ఎస్సీ అచ్చంపేట నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బి ఎస్ పి అసెంబ్లీ ఇన్చార్జ్ పుల్పర కృపానందం తెలిపారు. ఆదివారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కూర్చొని పార్టీ విధివిధానాల పైన చర్చించుకున్నారు. ఈనెల 21న అచ్చంపేటలో అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుం దన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ నెంబర్ బండి పృథ్వీరాజ్, జిల్లా ఇన్చార్జి బిసమోళ్ల యేషేఫ్, జిల్లా అధ్యక్షుడు బోనాసి రామచంద్ర హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నేలపట్లలో ఘనంగా మద్దెలమ్మ పండుగ..



చౌటుప్పల్.అమృత్ తెలంగాణ: పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం పూర్వీకులు 70 సంవత్సరాల క్రితం సుమారు మూడు ఎకరాల భూమిని కేటాయించి పద్మశాలి కులదైవమైన శ్రీశ్రీ భద్రావతి మద్దెలమ్మ దేవాలయం నిర్మించారు.మద్దెలమ్మకు పెద్ద పండుగను ఘనంగా నిర్వహించారు.స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ నేత ఆధ్వర్యంలో భద్రావతి దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులు 2,00,000 రూపాయలతో వాటర్ ట్యాంక్ ను నిర్మించారు.పద్మశాలి కుల బంధువుల అవసరాల నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్,బాత్రూంలను,దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ జాలి గేటును నిర్మించారు. పద్మశాలి కుటుంబాల దాతల సహాయంతో సుమారు పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకొని ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు పద్మశాలి కుల బాంధవుల ఐక్యతని వివరిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా ప్రముఖ పాత్ర పోషించాలని పద్మశాలిలకు పిలుపునిచ్చారు.ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణాలకు సహకరించిన దాతలను శాలువా మెమెంటులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ నేత మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం గుర్రం వెంకటేశం పద్మశాలి జిల్లా కులసంఘం ఉపాధ్యక్షులు కడెం రాములు డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ తడక కోటేశ్వర్ చండూరు సత్యం పిల్లలమర్రి కిరణ్,మదన్,గంజి లింగేష్,గుర్రం శ్రీరాములు, గుర్రం కృష్ణయ్య,గుర్రం నరసింహ,గుర్రం శ్రీనివాసులు,తడక చంద్రశేఖర్,గుర్రం గోవర్ధన్,ప్రమోద్ కుమార్ భక్తులు పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# 21న కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి..



భువనగిరి :అమృత్ తెలంగాణ: ఈనెల 21వ తేదీన వలిగొండ పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ గారి 4వ వర్ధంతి సందర్భంగా " వ్యవసాయ కార్మికులు – ఉపాధి – పాలకుల వైఖరి " అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో వ్యవసాయ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆదివారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా వ్యాప్తంగా సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు. అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలిపారు.

# బీడీ పరిశ్రమను ధ్వంసం చేసే చట్టంలోని సవరణలు ఉపసంహరించుకోవాలి



జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలో తెలంగాణ బీడి / సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో దాసండ్ల రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల మంది కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత బీడీ పరిశ్రమ అతి పెద్దది. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమను కాపాడాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ పరిశ్రమను ధ్వంసం చేయడానికే కోస్టా చట్టం-2023ని తీసుకొచ్చింది. బీడీ కార్మికుల ఉపాధిని హరించే ఈ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని సిఐటియు డిమాండ్. చేస్తున్నది. కోటపా చట్టం- 2023 ప్రతిపాదించిన సవరణల ప్రకారం బీడీ కట్టలపై ఉత్తర్వుల గురించి ఉత్పత్తిదారులు ప్రచారం చేసుకోరాదు. బీడీ కట్టలు పబ్లిక్ దుకాణాల్లో ఉండరాదు. 20సం౹౹ఎరాల కంటే తక్కువ వయసున్న వారికి బీడీలు అమ్మడానికి వీలులేదు. లూజుబీడీలు అమ్మడానికి వీలులేదు. కట్టలు మాత్రమే అమ్మాలి. బీడీ కట్టలలో బీడీల సంఖ్యను ప్రభుత్వం నిర్దేశిస్తుంది. ఈ సవరణలు అమలు జరిగితే బీడీ అమ్మకాలుతగ్గి, కార్మికులకు ఉపాధి పోతుంది. ఇది పెద్దసంక్షోభానికి దారి తీస్తుంది. కాబట్టి కోపా చట్టం సవరణలను ఉపసంహరించుకోవాలని లేదంటే కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10సం?లు గడుస్తున్నది. 3వ సారి కూడా అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. అందుకే కేంద్ర ప్రభుత్వంపై పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చి KOTPచట్టం-2023ను ఉపసంహరించుకోవాలి. బీడీ వెల్ఫేర్ సెస్సు యాక్టు పునరుద్ధరించాలని, కనీస పెన్షన్ ఇవ్వాలని 2025 జూలై 9న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో బీడీ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ అంబాల లక్ష్మణ్, బుచ్చన్న సీఐటీయూ సీనియర్ నాయకులు, బీడీ కార్మికులు లక్ష్మి,సరస్వతి, సుజాత సరిత లత సువర్ణ, లావణ్య సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.


# ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి:అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యుల తో కలసి ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగళ్ల చందు, ఆదిమూలం వీరస్వామి, దికొండ వెంకటేష్ లు పాల్గొన్నారు.




# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన శేష్!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కోంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి



చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.

# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com